సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం 23, జనవరి 2026

## సమాజానికి మార్గదర్శకులుగా జర్నలిస్టులు ఉండాలి



3 లో..

# ఏదులాపురం లక్ష్యం..

2 లో..

# 'నంబర్ వన్' సంకల్పం!

- కాంగ్రెస్‌ను గెలిపించండి.. ఏదులాపురం ప్రగతికి మంత్రి పొంగులేటి గ్యారెంటీ!
- అభివృద్ధిలో 'పాలేరు' రాష్ట్రానికే దిక్సూచి కావాలి!
- నారీ శక్తికి నీరాజనం.. పాలనలోనూ మహిళలకే అగ్రతాంబూలం!
- రూ. 62.77 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం సూర్య మెజార్ న్యూస్:** పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడుగులు వేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే 'నంబర్ వన్' గా తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

## భద్రాచలం ఎస్ఆర్ఓ అధికారి అరెస్టు

-మీడియాకు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ రమేష్...



అరెస్ట్ అయిన అధికారి

2 లో..

**భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్):-** భద్రాచలం పట్టణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం (ఎస్ఆర్ఓ) గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.కె ఖదీర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎసిబి అధికారులు గురువారం అరెస్టు చేశారు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎసిబి, డిఎస్పి రమేష్ మీడియాకు వెల్లడించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి..

## కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దృష్టి సాధించిన బిఆర్ఎస్ నేతలు



3 లో..

## స్త్రీ శక్తి భవన నిర్మాణానికి స్థల పరిశీలన



2 లో..

## తరగతి గదిలో కాసేపు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడైన వేళ

మర్కోడు బాలుర ఆశ్రమ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)**- ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు బాలుర ఆశ్రమ పాఠశాలను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మమేకమయ్యారు.విద్యార్థుల చదవడం,రాయడం నైపుణ్యాలను పరిశీలిస్తూ బోర్డుపై రాయించి పుస్తకాలు చదివించి వారి అభ్యాస స్థాయిని పరీక్షించారు.



2 లో..

# ఏదులాపురం లక్ష్యం.. 'నంబర్ వన్' సంకల్పం!



**178 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

ఖమ్మం రూరల్ మండలంలోని 105 మంది లబ్ధిదారులకు రూ. 32,63,000 విలువైన చెక్కులను, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు రూ. 30,14,000 విలువైన చెక్కులను అందజేశారు.

**అభివృద్ధి బాధ్యత మంత్రి పొంగులేటిది!**

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏదులాపురంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే, ఆ ప్రాంతాన్ని రాష్ట్రం యావత్తు గర్వించేలా అభివృద్ధి చేసే బాధ్యతను మంత్రి పొంగులేటి స్వయంగా తీసుకుంటారని భరోసా ఇచ్చారు.

**మహిళా సాధికారతకు కాంగ్రెస్ కృషి**

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం చెబుతోందని దయాకర్ రెడ్డి కొనియాడారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆగకుండా, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం మహిళలకే అప్పగించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. కేవలం ఓటర్లుగానే కాకుండా, మహిళలను పాలకులుగా చేయాలన్న సంకల్పంతోనే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో చైర్మన్ సీట్లలో మెజారిటీ స్థానాలను వారికే రిజర్వ్ చేసినట్లు గుర్తుచేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తరగతి గదిలో కాసేపు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడైన వేళ




తరగతి గదిలో కాసేపు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు విద్య బోధన చేశారు. వలస వచ్చిన ఆదివాసి గిరిజనుల విద్యార్థులకు సామర్థ్యాలు చదవడం రాకపోవడంతో వెంటనే అర్థం చేసుకున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పందించి ట్యాబ్ పాఠశాలకు అందజేస్తామని ప్రధానోపాధ్యాయుడికి తెలిపారు.తెలుగు భాషా రాని గిరిజన విద్యార్థులకు డైలీ డిజిటల్ క్లాస్ వినిపిస్తే ఆ మాటలు విని కొద్దిగా అయినా తెలుగు అక్షరాలు సామర్థ్యాలు అర్థం చేసుకుంటారని అన్నారు. విద్యార్థులకు హోంవర్క్ నోట్ బుక్స్ లో ప్రతి రోజు ఒక పేజీ నిండా హోంవర్క్ పెట్టించాలని సూచించారు.తదనంతరం విద్యార్థుల మరుగుదొడ్లు, డైనింగ్ హాలు తదితర మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశీలన సమయంలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని నిరంతర నీటి సరఫరా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డైనింగ్ హాలు వంట నిర్వహణ విధానాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు శుభ్రమైన పోషకాహారంతో కూడిన నాణ్యమైన రుచికరమైన భోజనం తప్పనిసరిగా అందించాలని వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎలాంటి లోటు పాట్లు తలెత్తిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలోని కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను కోరారు. అదేవిధంగా మర్కోడు ఎంపీపీఎస్ పాఠశాల ప్రహరీ, కిచెన్ షెడ్ మరుగుదొడ్ల అభివృద్ధి పనులు చేయకుండా ముందుగానే సదరు కాంట్రాక్టర్ బిల్లులు డ్రా చేసుకొని నాణ్యత లోపంతో అసంపూర్తిగా పనులు చేపట్టారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గి రామకృష్ణ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సంబంధిత అధికారి ఏఈతో చరవాణిలో మాట్లాడి వారం రోజుల్లో పనులు పూర్తిచేయాలని లేకపోతే నిధులు బిల్లులు అమౌంటు రికవరీ పెట్టాలని ఆరా తీసి అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చేయని యెడల సస్పెండ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడిగ సమ్మయ్య, మండల నాయకులు సుతారి కృష్ణ,ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చైతన్య యాత్ర లో భాగస్వాములు కండి

**- బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం**

**- తెలంగాణ బిసి సంఘాల జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్**



ఇల్లందుఆర్‌సి,సూర్య(మేజర్‌న్యూస్) -ఈనెల 22 నుండి 25 వరకు ఇల్లందు పట్టణంలో నిర్వహించనున్న బహుజనుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ కులాల జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఏక్తా హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గౌడ్ మాట్లాడారు.రానున్న మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్లలో బహుజనుల హక్కులను కాపాడుకోవాలని భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి బహుజనులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, 42 శాతం రిజర్వేషన్ అందని ద్రాక్ష గానే మిగిలిపోయిందని ఆయన ఆవేదన చెందారు. గత ప్రభుత్వ హయాంలో అగ్రవర్ణాలు కుట్ర చేసి బీసీలను అణచివేశారని, 2014లో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హయాంలో మడత రమ ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వం నుండి రూ.120 కోట్ల అభివృద్ధి నిధులను తీసుకువచ్చామని,అయితే ఇల్లందు అభివృద్ధి కోసం పాటుపడింది ఒకరైతే, గొప్పలు చెప్పుకోవడం మరొకరికి సాధ్యమైందని అన్నారు. బిసి జేఏసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ సూచనల మేరకు 24 వార్డుల లో బహుజనులను గెలిపించడానికి చైతన్యయాత్రను నాలుగు రోజులపాటు ప్రతి వార్డులో నిర్వహిస్తామని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కులాలకు చెందిన వారంతా ఈ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్రగడ వంశీ, ఏక్తా హౌస్ సభ్యులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి భవన నిర్మాణానికి స్థల పరిశీలన.

చింతకాని సూర్య మెజార్ న్యూస్:గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళల సంఘాల అవసరాల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం స్త్రీ శక్తి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. దానిలో భాగంగా మండలంలోని పందిళ్ళపల్లి నాగులవంచ గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ నారగాని రాంబాయి వత్సవాయి పద్మా ల ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు ఏపిఎం నాగ పుల్లారావు ఆర్ఐ ఏకవీర సిసి అనురాధ భాస్కర్ గ్రామ దీపిక కోసూరి నాగరాణి విక్టోరియా శిరీష హెప్సిబా గ్రామస్తులు వత్సవాయి జానకిరాములు లింగం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## డిప్యూటీ తహసిల్దార్‌గా ఏం. రాజేశ్వరరావు

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వాపురం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ అనూష బదిలీ అయ్యారు. ఆమెను మణుగూరు తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఇదే సమయంలో మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మైపతి రాజేశ్వరరావును అశ్వాపురం డిప్యూటీ తహసిల్దార్‌గా నియమించారు. త్వరలోనే ఆయన అశ్వాపురం తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## భద్రాచలం ఎస్ఆర్ఓ అధికారి అరెస్టు



ఏసీ బీ డీ ఎస్ పీ రమేష్

2025 సంవత్సరంలో ఆరు నెలల క్రితం బూర్గంపాడు సబ్ రిజిస్టర్ అధికారి(ఎస్ ఆర్ ఓ)గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయములో వివిధ పనుల మీద కార్యలయ శీ కు వచ్చే వారి నుంచి ఎస్కే ఖదీర్ లంచాలు తీసుకుంటున్నట్లు ఎసిబి కి అందిన సమాచారం మేరకు బూర్గంపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై తనిఖీల నిర్వహించామని తెలిపారు.. ఈ క్రమంలో భద్రాచలం ఎస్ ఆర్ ఓ గా బదిలీ చేయడం జరిగిందని,ఎస్ కె,ఖదీర్ పై వచ్చిన వాస్తవాలను వెలికితీయడానికి విచారణ చేపట్టగా ఇతనికి వేరే వాళ్ల నుండి మల్టిపుల్ ట్రాన్సాక్షన్ ద్వారా 20 లక్షల రూపాయలు అందినట్టు విచారణలో తేలిందని వెల్లడించారు.. ఈ నేపథ్యంలో భద్రాచలం ఎస్ ఆర్ ఓ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన ఎస్కే ఖదీర్ ని అరెస్టు చేసి భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎదుట హాజర పరుస్తామని ఏ సి పి, డి ఎస్ పి రమేష్ మీడియాకు వెల్లడించారు..

## ఇంటికే మేడారం ప్రసాదం




**-పోస్టర్ ను ఆవిష్కరించిన డిపో మేనేజర్**

మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- దేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క,సారలమ్మల ప్రసాదం ఇక మీ ఇంటి చెంతకే చేరనుంది.మేడారం రద్దీ దృష్ట్యా వెళ్లలేని భక్తులు రూ 299 లు చెల్లించి ప్రసాదమును భక్తులు ఇంటి వద్దకే పొందవచ్చని దీని కొరకు మీ దగ్గరలోనే కార్గో కౌంటర్ల వద్ద కానీ టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ వెబ్సైట్‌లో బుక్ చేసుకోవచ్చని మణుగూరు డిపో మేనేజర్ శ్యామ్ సుందర్ తెలిపారు.గురువారం బస్ డిపో వద్ద ప్రసాదం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మేడారం వెళ్లలేని భక్తులు ఈ అవకాశం వినియోగించుకోవాలని డి ఎం కోరారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రెస్‌క్లబ్ సభ్యులు

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-మల్లెలమడుగులో పాత్రికేయుడు రెడ్డి మహేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల పథకంలో పాత్రికేయ మిత్రుడికి మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ప్రెస్‌క్లబ్ సభ్యులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పగడాల రామ్ రెడ్డి, నెహ్రు, తోట అశోక్, గుద్దల ఏడుకొండలు, కె.వి.రెడ్డి, రావులపల్లి నరసింహారావు, అన్నెబోయిన సతీష్, గంగరాజు, నాగరాజు, కల్లూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దృష్టి సాధించిన బిఆర్ఎస్ నేతలు

- ఆశావాహులతో భేటీ అయిన బిఆర్ఎస్ నేతలు
- ఎన్నికలు ఇన్చార్జిగా "వద్దిరాజు"ను పరిశీలకులుగా నియమించిన బిఆర్ఎస్
- అభ్యర్ధులతో భేటీ అయిన వద్దిరాజు, రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు వ్యూహ ప్రతి వ్యూహాలతో పావులు కదుపుతున్నారు. కార్పొరేషన్ ఎన్నికల పరిశీలకులుగా బిఆర్ఎస్ పార్టీ అధినేతలు కెసిఆర్, కేటీఆర్ లు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రన్ పరిశీలకులుగా నియమించడం జరిగింది. ఈ మేరకు గురువారం ఎంపీ వద్దిరాజు మాజీ ఎమ్మెల్యేలు వనమా,రేగాలతో కలిసి కొత్తగూడెంలో మునిసిపల్ ఎన్నికల ఆశావహులతో భేటీ అయ్యారు. మునిసిపల్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బీఆర?స్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు, ప్రభుత్వ మాజీ విప్, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి ఆశావహులతో సమావేశమై గెలుపోటముల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఎంపీ రవిచంద్రను పార్టీ అధిష్టానం కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇంఛార్జిగా నియమించగా బుధ, గురువారం, రెండు రోజులుగా మాజీ ఎమ్మెల్యేలు వెంకటేశ్వర రావు, కాంతారావులతో కలిసి బీఆర?స్ శ్రేణులతో భేటీ అయ్యారు. ఎన్నికలలో పోటీ చేసేందుకు ఉత్సాహం కనబర్చుతున్న వారి ధరఖాస్తులను రవిచంద్ర,వెంకటేశ్వర రావు, కాంతారావులు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలన జరిపారు. ఆ తర్వాత ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వనమా, బీఆర?స్ జిల్లా అధ్యక్షులు రేగాలు పార్టీ అభ్యర్థిత్వం ఆశిస్తున్న వారితో మాట్లాడి డివిజన్ పట్ల ఉన్న అవగాహన, ప్రజలతో ఉన్న పరిచయాలు,రాజకీయ నేపథ్యం, అనుభవం గురించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాము ఇక్కడ సేకరించిన పూర్తి సమాచారాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు నివేదిస్తామని, అభ్యర్థులను ఆయనే ఖరారు చేస్తారని రవిచంద్ర, వెంకటేశ్వరరావు, కాంతారావులు ఆశావహులకు వివరించారు.

# సమాజానికి మార్గదర్శకులుగా జర్నలిస్టులు ఉండాలి

- జర్నలిస్టులు తమ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలి...
- ప్రజాస్వామ్యదేశంలో పత్రికలదే కీలకం
- ఒక సిరా చుక్క లక్ష మెదళ్ళ ను ఆలోచింప చేస్తుంది..
- భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ నాగరాజు...





భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- సమాజానికి మార్గదర్శికులు గా జర్నలిస్టులు ఉండాలని, భద్రాచలం తాసిల్దార్ ధనియా ల వెంకటేశ్వర్లు, పట్టణ సిఐ నాగరాజు అన్నారు. భద్రాచలం మండల కేంద్రంలోని తహ ల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, స్థానిక పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ నాగరాజు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తిరుపతిరావు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూనెం కృష్ణ నేటి సూర్యా దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను నేటి సూర్య దినపత్రిక భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి (ఆర్ సి) సత్యం కాట ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పట్టణ సిఐ నాగరాజు, మాట్లాడుతూ, ప్రజలకు వారి హక్కులపై అవగాహన కల్పిస్తూ అక్షర సత్యాలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు వార్తలు ప్రచురణ చేస్తూ దిన దిన అభివృద్ధి చెందుతూ ప్రజలకు అటు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ గ్రామాల్లో పేరుకుపోయిన పలు సమస్యలు వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో నేటి దినపత్రిక సూర్య ప్రధాన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.. అలాగే జర్నలిస్టులు సమాజ శ్రేస్సు కోసం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారాలలోప్రభుత్వాలను జవాబు జవాబుదారీగా చేయడం లో పత్రికలదే కీలకపాత్ర అని అన్నారు. ప్రజలకు తెలియని ముఖ్యమైన వార్తలు సేకరించి ప్రజల మధ్యకు తీసుకువెళ్లి వివరించి సరైన నిర్ణయాలు తీసుకునేలా సమాచారం అందించడంలో జర్నలిస్టుల కృషి అనలేనిదని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడం ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియచేయడం ద్వారా సమాజంలో జర్నలిస్టులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని గుర్తు చేశారు. జర్నలిస్టులుగా పని చేస్తున్న వ్యక్తులు పాత్రికేయ వృత్తికిలో నైపుణ్యం పెంచుకోవాలని చక్కటి కథనాలతో పరిశోధన చేయగల సామర్థ్యం వాస్తవాలని సమాజానికి పరిచయం చేయాలని, అలాగే జర్నలిస్టు సేకరించి రాసే వార్తలు ప్రజలకు ఉపయోగపడేలాగా ఉండాలని, అప్పుడే పాత్రికేయ వృత్తిలో వారికి మంచి గుర్తింపు ఉంటుందని, ప్రజాస్వామ్య దేశంలో పత్రికలే కీలకమని కనుక సమాజంలో జర్నలిస్టులు మంచి పేరు తెచ్చుకోవాలనివారు సూచించారు...

**-భద్రాచలం ట్రాఫిక్ ఎస్ ఐ**

పి,తిరుపతిరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే దిశగా, ప్రజల పక్షాన నిలిచిన పత్రిక నేటి సూర్య దినపత్రిక అని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ ఐ పి తిరుపతిరావు అన్నారు. ప్రభుత్వాల పనితీరును పరిశీలిస్తూ అవినీతి అక్రమాలను బయటపెట్టి అధికారం దుర్వినియోగం కాకుండా కాపాడడంలో జర్నలిస్టు లు ఎనలేని కృషి చేస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై అప్పటికప్పుడు మంచి కథనాలు రాస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యల పరిష్కారాలకు వారిదిగా నిలసి రాబోయే కాలంలో నేటి సూర్య దిన పత్రిక పని చేయాలని కోరారు..

**-పత్రికలు సమాజ శ్రేయస్సుకోసం పనిచేయాలి - భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ..**

పాత్రికేయులు సమాజ శ్రేయస్సు కోసం పని చేయాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ఎనలేనిదని, పత్రికలు లేని సమాజాన్ని ఊహించలేమని ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలు పత్రికలు అని ఆయన గుర్తు చేశారు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లను ఆలోచింప చేస్తుందని అందుకే పత్రికలను పూర్తి ఎస్టేట్ గా పిలుస్తారని తెలిపారు. పత్రికలు లేని సమాజాన్ని ఊహించలేమని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రచార మధ్యల పై ఉందని ఆయన అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల మన్ననలు పొందుతున్న నేటి సూర్య దినపత్రిక కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు, వార్త భద్రాచలం టౌన్ వార్త విలేఖరి శ్రీ శ్రీ, కానిస్టేబుల్ వినోద్, భద్రాచలం విశాలాంధ్ర రిపోర్టర్ మాదార్త, రెవిన్యూ అధికారులు త దితరులు పాల్గొన్నారు..



# పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టండి మహాప్రభో

-చెత్త సేకరణ చేయండి.. రోగాలబారిన పడకుండా చూడండి

-వర్తక సంఘం అధ్యక్షులు సురేష్



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)** - మండలంలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వేదజల్లుతోందని.. రోడ్డుకు ఇరువైపులా చెత్త పేరుకుపోయిశీదని వాటిని వెంటనే పంచాయతీ సిబ్బంది తొలగించే కార్యక్రమం చేపట్టాలని వర్తక సంఘం అధ్యక్షులు సురేష్ కోరారు. గురువారం పిరపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్ వాగబోయిన చందర్రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 10వ తేదీ నుండి ఇప్పటివరకు చెత్త సేకరణ చేసేందుకు ట్రాక్టర్ ఈ బయ్యారం క్రాస్ రోడ్ కి రాలేదన్నారు. రోడ్డుకు ఇరువైపులా వాటర్ బాటిల్స్ సైతం విపరీతంగా ఉంటున్నాయని సందర్భంగా వారు తెలిపారు. గతంలో మేడారం సందర్భంగా ఎంపీవో వెంకటేశ్వరరావు ఇతర అధికారులు, సెక్రటరీలు డ్రైనేజీ వరకు ఎటువంటి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకున్నారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. రోడ్డుకు డ్రైనేజీ వరకు ఉన్న ఇరువైపులా ఆక్రమిత దుకాణాలు సైతం తొలగించడానికి అధికారులకు వర్తక సంఘం సహాయ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి రెడ్డి, మురళి,లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. నిన్న మొన్నటి దాకా బయ్యారం క్రాస్ రోడ్డును క్లీన్ గా ఉంచిన పంచాయతీ అధికారులు ఇప్పుడెందుకు మరిచారో మరి.

# ప్రజల వద్దకు గ్రంథాలయంను ప్రారంభించిన సర్పంచ్



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండలంలోని గోలియా తండ గ్రామపంచాయతీలో ప్రజల వద్దకు గ్రంథాలయం కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లకావత్ నాకా, బానోతు రామ నాయక్ గురువారం ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రంథాలయ బాట మంచి కార్యక్రమమని, ప్రజలు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని అందుబాటులోకి చాలా కాంపిటేటివ్ పుస్తకాలు ఉన్నాయన్నారు. గ్రంథాలయం గొప్పతనం గురించి ప్రజల్లో తీసుకెళ్లి ఒక వినూత్న కార్యక్రమం విద్యార్థులు తప్పకుండా గ్రంథాలయాన్ని సందర్శించాలని అక్కడున్న పుస్తకాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు బసవమ్మ, హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, గ్రంథాలయ పాలకులు నాగన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు. టేకులపల్లి శాఖ గ్రంథాలయం బాట కార్యక్రమం ను పురస్కరించుకొని హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ భానోత్ సంజయ్ పదివేల రూపాయల బీరువాను గ్రంథాలయానికి విధులను అందజేశారు.



# సిపిఐలో చేరిన యువత

- కండువాలు కప్పిన ఆహ్వానించిన కూనంనేని
- యువతరంతోనే దేశాభివృద్ధి





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )– యువ తరంతోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని, సిపిఐలో చేరేందుకు యువత ముందుకు రావడం అభినంద నీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల? కూనంనేని సాంబశివ రావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని 8వ డివిజన్(పాల్వంచ) కు చెందిన పలువురు యువకులు కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సమక్శంలో గురువారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూనంనేని వారికి జిల్లా సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రగతి యువతపై ఆధారపడి ఉందని, యువకులు కమ్యూనిస్టు భావాజాలాన్ని ఒంటపట్టించుకుని ప్రజా సమస్యల వరిష్కారానికి పోరాటాలు చేసేందుకు కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చేరిన యువత వారివారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి పాటుపడాలని, ప్రతీ సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపిన నాడు ఓ కమ్యూనిస్టుగా పొందె సంతృప్తి వేరుగా ఉంటుందని తెలిపారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో పార్టీ తీసుకునే నిర్ణయాను సారంగా వని చేయాలని, అభ్యర్థుల గెలుపై లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కే రవీంద్రబాబు, జి ప్రశాంత్, పి మధు, సిహెచ్ సాయికిరణ్, కే హుస్సేన్, కే శివప్రసాద్, కే నాగేంద్రబాబు, కేసతీష్, కే మోహన్, ఎంజవన్నల ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్ తదితరులున్నారు.

# విజయనగరం ఇసుక ర్యాంపులో అన్నీ అక్రమాలే

- –నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ర్యాంపులు
- –ఇసుక అక్రమాలపై ఉద్యమిస్తాం
- –ఇసుక ర్యాంపుల్లో అనుమానాస్పద మరణాలు
- –జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి
- –రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ





మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్)– మణుగూరులో ఇసుక అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని..నిబంధనలను విరుద్ధంగా ఇసుక ర్యాంపులు నడుస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు.గురువారం రేణుక అక్షర మహిళా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇఫ్టు,బిసి సంఘం నాయకులు ఆర్.మధుసూదన్ రెడ్డి,సోమేశ్వర గౌడ్లతో కలిసి మాట్లాడారు. ఇటీవల మండలశీలోని విజయనగరం ఇసుక ర్యాంపులో జేసిబి డ్రైవర్ మృతి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సరోజ అన్నారు.అక్కడి కాంట్రాక్టర్ అక్రమంగా కోట్లాది రూపాయలను దండుకుంటూ సొసైటీ సబ్యులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా సహజంగా ఏర్పడిన వాగులను, వంకలను తనకు అనుకూలంగా మార్చుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు జాడ లేరన్నారు.ఈ బడా కాంట్రాక్టర్ అక్రమాలు అంతులేకుండా పోతున్నాయని.. సంబంధిత శాఖల జిల్లా అధికారులు విజయనగరం ఇసుక ర్యాంపును ప్రధాన రహదారి దగ్గరనుండి గుర్రపేటవాగు మీదుగా ఇసుక డంపింగ్ చేసే వరకు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తే ఆయన అక్రమాలు అన్నీ బయటపడతాయని సరోజ అన్నారు.అనంతరం మధుసూదన్ రెడ్డి, సోమేశ్వర రావులు మాట్లాడుతూ ఇసుక అక్రమాలను వెలికితీస్తున్న రేణుకా అక్షర మహిళా మండలికి మద్దతుగా ఉంటామని ఇకనుండి భవిష్యత్తులో ఇసుక అక్రమాలపై అందరినీ కలుపుకుని దశాలవారీ ఉద్యమాలు చేస్తామన్నారు.

# అంచెలంచెలుగా ఎదుగుతున్న గాండ్ల

### –ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ఎన్నిక

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గాండ్ల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా పనిచేస్తున్న సురేష్ గత కొద్ది సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాలలో రాణిస్తూ..అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటారు.దీంతో మండలంలోని పంచాయతీ ఉప సర్పంచ్ లు అతడిని పద్మశాలి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గోరంట్ల కనకయ్య, కోశాధికారి కొట్టుం మనోజ్ కుమార్, గౌరవ సలహాదారులు గువ్వా రాంబాబు, ఉపాధ్యక్షులు పులిగిల్ల రమేష్, సహాయ కార్యదర్శి బోడ శ్రీను నాయక్, కార్యవర్గ సభ్యులుగా సభ్యులుగా కొమరం మధు కుమార్, పెనుగొండ మహేష్, కొండ్రు శ్రీనివాసులను ఎన్నుకున్నారు.



## ప్రజా పోరాటాలు కొనసాగించడమే కామ్రేడ్ బండారు శ్రీదేవికి మనమిచ్చే ఘన నివాళి.

### –సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు..



భద్రాచలం ఆర్ సి సూర్య( మేజర్ న్యూస్)– ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించడమే అమరజీవి కామ్రేడ్ బండారు శ్రీదేవి కి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఐద్వా సీనియర్ నాయకులు, మార్క్సిస్టు పార్టీ సీనియర్ సభ్యురాలు అమర జీవి కామ్రేడ్ బండారు శ్రీదేవి 7వ వర్ధంతి సభ ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ కామ్రేడ్ బండారు శ్రీదేవి పార్టీ, మహిళా సంఘం ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవారిని అన్నారు. శ్రీదేవి గారి సహాయ సహకారాలతో బి బి జి తిలక్ పూర్తి కాలం కార్యకర్తగా పార్టీలో పని చేశారని అన్నారు.భద్రాచలం పట్టణ ప్రజాతంత్ర ఉద్యమానికి ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని మహిళలు అత్యధికమంది ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావటం విశేషమని అన్నారు. నేడు మహిళలపై జరుగుతున్న దాడులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కారణంగా పెరుగుతున్న అసమానతలు పెరుగుతున్న పేదరికం తదితర ప్రజా సమస్యలపై విస్తృతంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని అదే ఆమెకి ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ముందుగా శ్రీదేవి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్,కుటుంబ సభ్యులు బి బి జి తిలక్, డి లక్ష్మి,నాదెళ్ల లీలావతి లు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, 20 వార్డు మెంబర్ ఇరప అనసూయ, పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి యు జ్యోతి,జీవనజ్యోతి, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, కనక శ్రీ,ఎన్. నాగరాజు, కుంజా శ్రీనివాస్, డి రాఘవయ్య, ఎం వి ఎస్ నారాయణ, రామకృష్ణ, ఐద్వా నాయకులు వై.పూర్ణ మరియు కుటుంబ సభ్యులు బండారు వరుణ్ కుమార్ సత్యనారాయణ చిన్న ప్రతాప్ సుందరయ్య లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించిన. సర్పంచ్.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్–గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్?ఆర్?ఈజీఎస్) కింద చేపట్టిన పనులను టేకులపల్లి గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్ అధికారికంగా గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ బోడ బాలు నాయక్, కూలీలతో మాట్లాడి ,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమని, ఈ పథకం ద్వారా గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. పనులు నాణ్యతతో, పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి ,వార్డు సభ్యులు, గ్రామస్థులు, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను గ్రామస్తులు అభినందించారు.



సూర్య

శుక్రవారం 23 జనవరి 2026

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి... డి ఎం గురిజాల





సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్

ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం కల్పించవచ్చని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో సత్తుపల్లి డిపోలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని అన్నారు. ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానమని ఈ సందర్భంగా ఆయన అన్నారు రక్తదానానికి మించిన దానం మరొకటి ఉండదని రక్తదానం చేసిన వ్యక్తి మరొకరికి ప్రాణాన్ని ఇచ్చినట్లే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరు ప్రాణదాతలుగా మిగులుతారు అని ఈ సందర్భంగా రక్తదాతలను ఆయన కొనియాడారు. చాలామందికి రక్తదానం చేయటం వలన ఏదో జరుగుతుంది అపోహలో ఉన్నారు కాబట్టి అపోహను పోగొట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సమాజంలో ఆదర్శంగా నిలిచేటట్టు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా సత్తుపల్లి లైన్స్ క్లబ్ వారి సహకారం మరువలేనిది అని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ సత్తుపల్లి అధ్యక్షులు గోగడ. రవికుమార్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంది అని, ముఖ్యంగా రక్తదాన శిబిరం నిర్వహించడంలో సత్తుపల్లి క్లబ్ సహకారం తీసుకోవడం సంతోషకరంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, పి రమేష్, వీ జగన్మోహన్రావు, జె సత్యనారాయణ, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, ఆర్టీసీ వి బి వో కిన్నెర ఆనందరావు, డిఐ ప్రభాకర్, సేఫ్టీ వార్డెన్ రఘురాం, కాంతారావు, ఏడీసీలు వెంకటయ్య, బాలస్వామి, ఇజ్రాయిల్, జాకబ్, ఆనందం, వెల్ఫేర్ కమిటీ మెంబర్ సైదిరెడ్డి ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్దే ప్రధాన ధ్యేయం... ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్

పట్టణ ప్రజల కోసం అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పట్టణంలోని 19 వ వార్డు రవీంద్ర ఆర్ట్స్ రోడ్డు లోని 54 మీటర్లు రూ..5 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి కాలయాపన లేకుండా,ప్రతి ఒక్కరికి, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధిలో ముందు ఉంచడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎనలేని కృషి చేస్తూ,రాష్ట్రాన్ని ప్రజాపాలనలో నడిపిస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో అందరూ ఏకతాటిపై ఉండి, కాంగ్రెస్ ని గెలిపిస్తే అభివృద్ధిలో ఇంకా ముందు ఉంటుందని తెలియజేశారు. నిరుపేదల అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతు oదని, పట్టణంలోని ప్రతి ఓటరు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మందపాటి రవీందర్ రెడ్డి, తోట సుజలరాని,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

# ఉపాధి హామీ పథకానికి తూట్లు

**- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్.**

**-ఉపాధి హామీ పథకంపై కేంద్ర వైఖరిపై ఆగ్రహం.**

**- మహాత్మా గాంధీ పేరు మార్పుపై తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం పేరు మార్పు ను ఆమె తీవ్రంగా ఖండించారు. గురువారం పెనుబల్లి కేంద్రంలోని రైతు వేదిక నందు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. పేద ప్రజల ఆసరా కోసం సోనియాగాంధీ నాయకత్వంలోని మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి హయాంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి జి రంజా పేరు పెట్టడం విడ్డురమని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని దినాలతో పేద ప్రజలకు ఆసరాగా ఉందని తెలిపారు. నేడు కేంద్ర ప్రభుత్వం 125 పని దినాలు పెంచినట్టే పెంచి 100 రూపాయల్లో 70 రూపాయలు మాత్రమే కేంద్రం చెల్లిస్తుందని మిగతా వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలన్న కండిషన్ పెట్టి తక్కువ వేతనంతో కూలీలుగా మారుస్తుందని విమర్శించారు. కేంద్రం నిర్ణయించే మూడు నాలుగు పనులు మాత్రమే చేపట్టాలని ఆంక్షలు విధించటం సరైన పద్ధతి కాదని ఉపాధి హామీ పథకాన్ని తూట్లు పొడిచే పద్ధతిని మార్చుకోవాలని ఎమ్మెల్యే రాగమయి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉపాధి హామీ పథకానికి తిరిగి మహాత్మా గాంధీ పేరు పెట్టేందుకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి కలిసి రావాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు.

# నూతన.వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా





సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్

సత్తుపల్లి పట్టణం వేంసూరు రోడ్డు వాసి ముగ్గిరాల ఎస్తేర్ రాణి కుమార్తె నిస్సి జాయ్, వరుడు తీయోతి రిసెప్షన్ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.

# అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా)

**-మహిళా సంఘం జాతీయ మహాసభలు పోస్ట్ ఆవిష్కరించిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్.**

సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్



అఖిలభారత మహాసభలు హైదరాబాద్ నగరంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరిగే ఐద్వా జాతీయ మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది,ఐద్వా 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ ఆల్ ఇండియా మహాసభలు జయప్రదంగా జరగాలని మహిళా హక్కులు కోసం నిరంతరం పనిచేస్తున్న ఐద్వా జాతీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు మహిళల అభివృద్ధికి తోడ్పాటు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ ట్రెజరర్ కోశాధికారి మాచర్ల భారతి రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కరుణ, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు చెరకు రత్నకుమారి కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి జాజిరి జ్యోతి మిట్టపల్లి నాగమణి పుష్పవల్లి పాకలపాటి ఝాన్సీ రాణి రుద్రమ తదితర మహిళలు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మండల సీఎంఆర్ఎఫ్. చెక్కులు - కళ్యాణ లక్ష్మిచెక్కులు

**షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీద తీసుకున్న లబ్ధిదారులు**

సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్





సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ సత్తుపల్లి మండలం లోని మొత్తం 26. సీఎంఆర్ఎఫ్. చెక్కులు గాను 8,69,000 రూపాయలు విలువ గల చెక్కులు లబ్దిదారులకు అందించిన. ఎమ్మెల్యే రాగమయి సత్తుపల్లి మండలం లోని మొత్తం 53 చెక్కులు రాజ 10,దీజ 33,జుదీజ 10 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు సుమారు 53,06,148 రూపాయలు విలువ గల చెక్కులు లబ్ధిదారులకు అందించిన. ఎమ్మెల్యే రాగమయి. లబ్ధిదారులకు, ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ ప్రజలకు అందిస్తున్న కాంగ్రెస్ సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి వివరించారు..

# గ్లోబల్ ఫైనాన్స్ అవకాశాల దిశగా విద్యార్థినులు

**– ప్రియదర్శినిలో ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ సెమినార్**

**– ఖమ్మం రూరల్ మండలంలో ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



టైమ్స్?ప్రో సంస్థ సహకారంతో ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ అంశంపై ఒకరోజు అవగాహన సెమినార్ను గురువారం నాడు విజయవంతంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థినులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను కూడా అలవరచుకోవాలని, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ వంటి అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాల్లో మహిళలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని. టైమ్స్?ప్రో వంటి ప్రతిష్టాత్మక సంస్థల సహకారంతో నిర్వహించే ఈ తరహా సెమినార్లు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాదిని వేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా టైమ్స్ ప్రో సంస్థ తో అనుబంధ ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు అకడమిక్ విద్యతో పాటు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ వంటి ఆధునిక మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అవగాహన కల్పించే ఈ తరహా సెమినార్లు విద్యార్థినుల కెరీర్ నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని, టైమ్స్?ప్రో నిపుణులు ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను, అవసరమైన స్కిల్స్, గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో మహిళలకు ఉన్న అవకాశాలపై విస్తృతంగా వివరించారని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థినులు తమను తాము సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టైమ్స్?ప్రో సంస్థ జనరల్ మేనేజర్ గౌరవ్ బద్వార్ మాట్లాడుతూ, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ అనేది వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఫైనాన్షియల్ రంగమని తెలిపారు, కార్పొరేట్ సంస్థలు, మల్టీనేషనల్ కంపెనీలు, స్టార్టప్?లు తమ వ్యాపార విస్తరణ కోసం ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నాయని వివరించారు. ఈ రంగంలో ఫైనాన్షియల్ అనలిస్ట్, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకర్, రిస్క్ మేనేజర్, పోర్ట్ఫోలియో మేనేజర్ వంటి విస్తృత కెరీర్ అవకాశాలు ఉన్నాయని ముఖ్యంగా మహిళలకు ఫైనాన్స్ మరియు బ్యాంకింగ్ రంగాల్లో మంచి భవిష్యత్తు ఉందని, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్?లో కెరీర్ నిర్మించుకోవాలనుకునే విద్యార్థినులు ఫైనాన్షియల్ నాలెడ్జ్, డేటా అనాలిసిస్, కమ్యూనికేషన్ స్కిల్స్తో పాటు పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ ట్రైనింగ్ పొందాలని సూచించారు, టైమ్స్?ప్రో ద్వారా అందిస్తున్న పరిశ్రమ ఆధారిత శిక్షణ కార్యక్రమాలు విద్యార్థినులను మార్కెట్ రెడీ ప్రొఫెషనల్స్గా తీర్చిదిద్దుతాయని వారు తెలిపారు. ఈ సెమినార్ ద్వారా విద్యార్థినులకు గ్లోబల్ స్థాయిలో ఉన్న అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో అకడమిక్ నాలెడ్జ్?తో పాటు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు అలవర్చుకోవడం అత్యంత అవసరమని, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ వంటి సమకాలీన రంగాలపై అవగాహన కల్పించే ఈ తరహా సెమినార్లు విద్యార్థినులలో






వృత్తి పరమైన దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంబీఏ విభాగాధిపతి డా. పోతుల విజయ లక్ష్మి మాట్లాడుతూ ,ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ వంటి ప్రస్తుత అవసరాలకు అనుగుణమైన రంగాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని, అకడమిక్ సిలబస్తో పాటు పరిశ్రమలో ఉపయోగపడే ప్రాక్టికల్ నాలెడ్జ్, అనలిటికల్ స్కిల్స్ను పెంపొందించే ఈ తరహా సెమినార్లు విద్యార్థినుల కెరీర్కు దిశానిర్దేశం చేస్తాయని, ఫైనాన్స్ మరియు బ్యాంకింగ్ రంగాల్లో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, విద్యార్థినులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకొని నిరంతరంగా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సెమినార్?లో కళాశాలకు చెందిన ఎంబీఏ అధ్యాపకులు, డిగ్రీ కళాశాలకు చెందిన అకాడమిక్ ఇంచార్జి శివ, డిగ్రీ మరియు ఎంబీఏ విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంక్షేమ పథకాల అమలుతో ప్రజల్లో సంతోషం

**-101 కళ్యాణ లక్ష్మి,32 సీఎంఆరఎఫ్ చెక్కుల పంపిణీ**

**– అందజేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలే ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తాయని ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. పెనుబల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 1కోటి 12 లక్షల 63 వేలు రూపాయల 100 కళ్యాణ లక్ష్మి, 1 షాదీ ముబారక్, 32 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాగమయి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని సంక్షేమ పథకాలు అమలు చేసి నిరూపించిందని అన్నారు. పేద తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లి భారం కాకుండా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అండగా ఉంటుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, రుణమాఫీ, రైతు బోనస్, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాబోవు జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆమె కోరారు. అలాగే జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున ప్రతి ఇంటిపై జాతీయ జెండాని ఎగురవేసి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని దేశభక్తిని చాటాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, సక్రు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



పంది వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, నీలాద్రి చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, ఈడ కమలాకర్, షేక్ కరిముల్లా, గూడూరి మాధవరెడ్డి, బొర్రా కోటేశ్వరావు, దొంతు మాధవరావు, మేకతోటి కాంతయ్య, కర్రి సత్యనారాయణ, కావిటి సత్యనారాయణ, గోగినేని రమేష్, ఆళ్ల నరేంద్ర, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంకాయలపాటి పవన్, వీరబోయిన ప్రకాష్, కావిటి శ్రీను, పోతురాజు కిషోర్, సర్పంచులు.. వంకాయలపాటి వెంకటేశ్వరావు, మాచినేని రాజా చంద్రశేఖర్ ,భూక్య ప్రసాద్, షేక్ రిజ్వానా కరీముల్లా, మాలోతు రాధాకృష్ణ, గరిమళ్ల వెంకటేశ్వరరావు, భూక్య పాప, కొప్పుల రామరాజు, కొప్పుల రమాదేవి, దొంతు సత్యవతి మాధవరావు, కన్నెకంటి తేజశ్రీ, గాయం రమేష్, కనితి చంద్రావతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**








జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ ంలోని ప్రము ఖ విద్యాసంస్థ త్రివేణి స్కూల్లో ప్రమాద నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, బస్టాండ్ మేనేజర్ రఘుబాబు, త్రివేణి స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో విద్యార్థులకు వివరించారు. పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సమాజ భద్రతకోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లో త్రివేణి ఎప్పుడూ ముందు ఉంటుందని ఉద్ఘాటించారు. వ్యాసరచన పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, చిన్నారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేసిన త్రివేణి విద్యా సంస్థ యాజమాన్యానికి టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామదాసుకు పట్టువస్త్రాలు సమర్పించిన వారసులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



శ్రీ భక్తరామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా పదో తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు గురువారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే జయంతి ఉత్సవాల సందర్భంగా రామదాసు కు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతీ ఏటా జయంతి ఉత్సవాల కు పట్టు వస్త్రాలు సమర్పించటం అనవాయితీ గా వస్తుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి,పూజారి సామిత్రి రమేష్,వార్డు సభ్యులు కురాకుల ప్రమీలా సామాల కోటేశ్వరరావు, బ్రహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంగువ రామకృష్ణ,గ్రామ పెద్దలు పసుపులేటి ఉపేందర్, కురాకుల నాగేశ్వరరావు,చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా ఇసుక సరఫరా...

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు**

**-మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహాశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా పూర్తి పారదర్శకంగా ఇసుక పంపిణీ కి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహాశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక పారదర్శకంగా పంపిణీకి ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అప్లికేషన్ అమలుకు వచ్చిన తర్వాత మాన్యువల్ గా ఇసుక పంపిణీ చేయవద్దని కలెక్టర్ అన్నారు. అప్లికేషన్ లాంచ్ కాగానే జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లు, వాటిలో ఇసుక లభ్యతపై జాయింట్ తనిఖీలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. డాటాలో ఖచ్చితత్వం ఉండాలని, ఏ మండలంలో, ఏ రీచ్ లో ఎంత క్యూబిక్ మీటర్ల మేర ఇసుక లభ్యత ఉందో అప్లికేషను కు మ్యాపింగ్ చేయాలన్నారు. వచ్చే సోమవారం కల్లా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇసుక పంపిణీకి ధర నిర్ణయం చేపట్టాలన్నారు. సరసమైన ధరలో, సమయానికి ఇసుకను అందిస్తే, వినియోగదారుడు ప్రయివేటు కు వెళ్లి, నాసిరకం ఇసుక కొనే అవసరం కలగదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ అవసరాలకు మొదటగా ఇట్టి అప్లికేషన్ ద్వారా ఇసుక పంపిణీ చేపట్టి, ఆ తర్వాత ప్రభుత్వ నిర్మాణాలకు అమలుచేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. మన ఇసుక వాహనం వెబ్, మొబైల్ అప్లికేషన్ పై అధికారులు పూర్తి అవగాహన కల్గివుండా లన్నారు. యాప్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులకు క్షేత్ర తనిఖీ, ఆమోదం తెలపాల్సి ఉన్నందున ఇట్టి దానిపై ఎంపిడివోలు మండల స్థాయిలో వర్క్ షాప్ ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శులకు, ట్రాన్స్పోర్ట్ వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆమోదం పిదప తహసీల్దార్ చే టోకెన్ జారీచేయుట జరుగుతు oదని అన్నారు. అధికారులు, ప్రజల్లో ఓటిపిఎస్ వెబ్,



మొబైల్ అప్లికేషన్ పై పూర్తి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణ పవర్ పాయంట్ ప్రజంటేషన్ ద్వారా తహాశీల్దార్లు, ఎంపిడివోలకు ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై అవగాహన కల్పించారు. అనంతరం తహాశీల్దార్లు, ఎంపిడివోలు లేవనెత్తిన సందేహాల నివృత్తి చేశారు. కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఏడి మైన్స్ సాయినాథ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి**

**-రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**-గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్యలపై తహాశీల్దార్లు, ఎంపిడివోలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తహాశీల్దార్లు, ఎంపిడివోలతో రెవెన్యూ సమస్యలు, గ్రామాల పారిశుద్ధ్యంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అధికారులు ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఉదయాన్నే అధికారులు క్షేత్ర సందర్శనలు చేయాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులు 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగునీటి సరఫరాకు కేటాయించాలన్నారు. అన్ని గ్రామాల్లోని ట్రాక్టర్ లు పనిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్లను ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు. స్లాట్ల పెండింగ్ ఉండరాదని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పిదప 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని యెడల, అట్టి వాటిని రద్దు చేసి, ఎమ్మెల్యే ల దగ్గర తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఇట్టి రద్దు విషయంలో మరీ నిరుపేదలు ఉండి, ఆర్థికంగా కట్టుకోలేని వారున్నచో స్వయం సహాయక సంఘాల నుండి రుణం ఇప్పించే విధంగా సహకరించి, వారికి తోడ్పాటు అందించాలన్నారు. భూభారతి పోర్టల్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ అవ్వాలని, లాగిన్ కాకుండా స్లాట్ లను క్యాన్సిల్ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. బుక్ అయిన స్లాట్లన్నీ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. భూ భారతి లో 60 రోజులకు పైబడి దరఖాస్తులు పెండింగులో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులు ఆన్లైన్లో అప్ డెట్ వెంట వెంటనే చేయాలన్నారు. తహాశీల్దార్లు వారి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర ఆవశ్యకత లపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సమస్యలుంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. 22ఏ భూముల విషయంలో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జిల్లాలో 300 మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో 5 పెద్ద సర్వే నెంబర్లను తీసుకొని సర్వే ప్రక్రియ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పిఓటి, అసైన్డ్, సీలింగ్, పోరంబోకు తదితర ఎంత విస్తీర్ణంలో ఉన్నది లెక్క తేల్చాలన్నారు. జిల్లాలో ప్రతి మండలం నుండి 3 గ్రామాల చొప్పున 70 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ త్వరితగతిన చేయాలన్నారు. చింతకాని లో నర్సింగ్ కళాశాల, మధిర లో ఐటి హబ్ కు స్థల కేటాయింపు వెంటనే చేయాలన్నారు. ల్యాండ్ పార్సిల్ లను గుర్తించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం, నిర్లిప్తత ను సహించేది లేదని, ప్రాధాన్యత అంశాలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, అంశాల పరిష్కారం పై అధికారుల పనితీరును అంచనా వేయనున్నట్లు, పనితీరులో వెనుకబడ్డ వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు, జిల్లాలోని తహాశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-పెట్రోల్ పంప్ ఓనర్లు, డీలర్లు, సేల్స్ అధికారులు, పంప్ ఆపరేటర్లకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఓనర్లు, డీలర్లు, సేల్స్ అధికారులు, పంప్ ఆపరేటర్లకు గురువారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఇటీవల కాలంలో హర్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హర్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు. మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎం. అండ్ హెచ? డా. వేణు మాధవ్, వైద్యాధికారులు డా. శ్రీహర్ష, డా. చందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర డిపో నందు ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు




**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను తూచ తప్పకుండా పాటించాలని వైరా ఆర్టీవో వరప్రసాద్ అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను సందర్భంగా మధిర పట్టణ సీఐ దోమల రమేష్ తో పాటు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధిర డిపో నందు ప్రమాద రహిత విధులు నిర్వహించిన డ్రైవర్ లు డి. శ్రీనివాసరావు, జి. మురళీ బాబు, కె. ఎస్ రాజు ల ను ఘనంగా సన్మానించారు. ఈ రోడ్డు భద్రత మాసోత్సవాల పై స్థానిక ఎస?ఫ?స్ స్కూల్ నందు వ్యాస రచన పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమం లో మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య మరియు డిపో సిబ్బంది పాల్గొన్నారు

# విద్య ద్వారా ప్రగతి సాధ్యం!

**-మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్**

**-పాలకవర్గాన్నిసన్మానించిన ఉపాధ్యాయులు**



**కామేపల్లి సూర్య (మేజర్ న్యూస్)** ఉన్నతమైన చదువులోఉన్నా వారి సూచనలతొ గ్రామ ప్రగతి సాధ్యమవుతుందని,వారిని స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు ముందుకుపోవాలని మండల విద్యాశాఖ అధికారి వెంకట్ అన్నారు. మండల పరిధిలోని రుక్కీతండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు అయినా పాలకవర్గ సన్మానోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోత్ రమాదేవి మాట్లాడుతూ కుటుంబం అభివృద్ధికావలన్న అది కేవలం విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని ఆమె అన్నారు. గ్రామ పాలకవర్గము విద్య కోసం అధిక ప్రాధాన్యతని స్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.లలిత .. వై.శ్రీనివాసరావు. పి రాములు.టి. వెంకన్న. ఎల్. శంకర్. ఉప సర్పంచ్ పి సాంబయ్య. వార్డు మెంబర్లు బి బుజ్జి. జె. కవిత. యు నాగార్జున.జి. కిసన్. కే. రామ్మూర్తి. జి. మంగ్య. అంగన్వాడి ఆశలు గ్రామ పెద్దలు. తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి భవన నిర్మాణానికి స్థల పరిశీలన........




**చింతకాని సూర్య మెజార్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళల సంఘాల అవసరాల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం స్త్రీ శక్తి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. దానిలో భాగంగా మండలంలోని పందిళ్ళపల్లి నాగులవంచ గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ నారగాని రాంబాయి వత్సవాయి పద్మా ల ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు ఏపిఎం నాగ పుల్లారావు ఆర ఏకవీర సిసి అనురాధ భాస్కర్ గ్రామ దీపిక కోసూరి నాగరాణి విక్టోరియా శిరీష హెప్సిబా గ్రామస్తులు వత్సవాయి జానకిరాములు లింగం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం

28

**-ప్రమాదాలను నివారిద్దాం:**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




**కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్ న్యూస్)-** వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి ప్రమాదాలను నివారించేందుకు బాధ్యతగా వ్యవహరించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిష్టాత్మకంగా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన "అరైవ్ - అలైవ్" అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.




ప్రత్యేక రోడ్డు ప్రమాదాలకు గురై చాలామంది తమ ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసు వారు తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో భాగంగానే నిత్యం పోలీసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణించటం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమంతో ప్రతిష్టాత్మకంగా కేవలం రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం పోలీసులు శ్రమించడం హర్షనీయమని కొనియాడారు.

ప్రజల భద్రత, సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ స్థానికులు, వ్యాపారస్తులు, ప్రము ఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్, 3టౌన్ సీఐ శివప్రసాద్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా౨ండ్డి, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, ఎస్సై విజయ కుమారి, పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్

**-ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్**

**-సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఉపసర్పంచ్లు**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం సీఎం కప్ ఆటల పోటీలను నిర్వహిస్తుందని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. ఎర్రగుంట, అన్నపురెడ్డిపల్లి క్లస్టర్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎర్రగుంట క్లస్టర్ లో పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ బాబు, అన్నపురెడ్డిపల్లి క్లస్టర్ లో మర్రిగూడెం ఉప సర్పంచ్ గాలం కాటంరాజు లతో ఎంఈఓ లాంచనంగా ప్రారంభించారు. పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులను గెలుచుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని క్రీడలను వ్యాయామ ఉపాధ్యాయులు సున్నం కృష్ణారావు, లాకావత్ జయరాం నిర్వహిస్తారని సీఎం కప్ పోటీలలో జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఈనెల 28 నుండి 31 వరకు మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యంగా "అరైన్ అలైన్" కార్యక్రమం : ట్రాఫిక్ ఏసీపీ




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ చైతన్య కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

# డిమాండ్ల సాధనకు డిమాండ్స్ డే పాటించిన మధిర డిపో కార్మికులు

**- ఫిబ్రవరి 12న టీఎస్,ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, ఒక్క రోజు తలపెట్టిన సమ్మె ను జయప్రదం చేయండి**

**- మధిర టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఫిబ్రవరి 12న ఒక్క రోజు తలపెట్టిన జాతీయ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని మధిర ఆర్టీసీ డిపో ఎస్ డబ్ల్యూఎఫ్ కమిటీ సభ్యులు గురువారం డిమాండ్స్ డే పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**వారి డిమాండ్ లోని ముఖ్యాంశాలు.**

1) టీఎస్ఆర్టీసీలో యూనియన్‌లపై ఆంక్షలు ఎత్తివేసి, గుర్తింపు ఎన్నికలు జరపాలి.

2) కేంద్రం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి.

3) కేంద్ర విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేసి, ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇవ్వాలి.

4) ప్రజలు, ఆర్టీసీపై భారాలు మోపే విద్యుత్ సవరణ బిల్-2025ను ఉపసంహరించుకోవాలి.

5) ఎంవి యాక్ట్-2019 లో అవసరమైన సవరణలు చేయాలి.

6) 2021,2025 వేతన సవరణలు అమలు చేయాలి. 2017 వేతనాల ఆధారంగా అలవెన్సులు పెంచాలి.

7) రిటైర్‌అయినకార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి.

8) 29 కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో మధిర టీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కమిటీ పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందుతుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు: చింతకాని ఎస్సై

**-చోరీ కేసులో నిందుతుడిని అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు.**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



వందనం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రావు అతని కుటుంబ సభ్యులతో ఈనెల 15 తారీకు నాడు తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి 20వ తారీకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండగా గమనించి ఎవరో దొంగలు పడ్డారని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు వస్తువులు వెండి వస్తువులు కొంత నగదు మరియు టీవీ కనిపించకపోవడంతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి అట్టి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులలో ఒక వ్యక్తిని ఈరోజు చింతకాని ఎస తన సిబ్బందితో వందనం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దొంగతనం చేసిన సొమ్ముతో ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తి కాకరకాయల నరేష్ (వందనం గ్రామం) అను వ్యక్తి పారిపోతుండగా పట్టుకొని అతని వద్ద నుండి దొంగతనం చేసిన వస్తువులను రికవరీ చేసి అతని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మరో నిందితుడు కందుకూరి సోమాచారి (సత్తుపల్లి) పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు చెందించిన ఎస్సై ఎన్ వీరేందర్, Asi లక్ష్మణ్ చౌదరి, Hc రాములు Hc శ్రీనివాస్ P జగజేంద్ర pc శ్రీనివాస్ వైరా ఇంచార్జ్ ఏసీపీ వసుంధర యాదవ్ అభినం దించారు.

# ఘనంగా ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం

## - సమాలోచన జాతీయ సదస్సు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**




జనవరి 21,22, తేదీలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా జరిగింది. రెండు రోజులుగా దాదాపు 15 సెషన్లుగా సుమారు 200 మంది ఎండ్లురి సుధాకర్ సాహిత్యం పై పరిశోధనా పత్రాలను సమర్పించారు. దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వెయ్యి మందికి పైగా అతిథులు, పుర ప్రముఖులు సాహితీ ప్రియులు, కవులు, రచయితలు, విద్యవేత్తలు, రాజకీయ నాయకులు, కళాకారులు పాల్గొన్నారు మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థినులు ఎంతో ఆసక్తితో పాల్గొని సాహిత్యాన్ని ఆకలింపు చేసుకున్నారు.పండుగ వాతావరణంలో జరిగిన ఈ జాతీయ సాహిత్య సదస్సు మొదటి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ విమర్శకులు ముఖ్య ప్రసంగికులు శ్రీ గుంటూరు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఏడ్లురు సాహిత్యం దళిత జాతికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సుపరిచితమైందే వారి సాహిత్యంలో ఎందరో పరిశోధనలు తయారయ్యారని ఎన్నో ఉత్తమ రచనలు చేశారని దళిత సాహిత్యానికి చుక్కని అని కొనియాడారు.ముగింపు సెషన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దళిత సాహిత్యంలో పేరెన్నిక గన్న కవి ,రచయిత కీర్తిశేషులు ఎండ్లూరి సుధాకర్ అని కొనియాడారు. దళితుల పక్షాన బలమైన గొంతకనీ ,వారి సాహిత్యాన్ని మరింతగా ప్రజలకు విద్యార్థులకు చేరువ చేయాలని అభిప్రాయపడ్డారు ఇలాంటి సమావేశాలు మరెన్నో భయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశమంతటా జరగాలని సూచించారు.ప్రారంభ సమావేశానికి అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి ప్రత్యేక అతిధులుగా ప్రొఫెసర్ కాసిం , మువ్వా శ్రీనివాస్ రావు , అప్సర్ , విశిష్ట అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ కే ప్రతాపరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ఎం కుమార్, మరొక అతిథి పోనుగోటి కృపాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడారు .ఈ కార్యక్రమ నిర్వాహకులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ చేకూరి రమేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర , లెక్చరర్ పేరెల్లి శ్రీను, నిర్వాహకులుగా వ్యవహరించి సభను ముందుండి నడిపించుటలో తోడ్పాటున అందించారు . ఈ వేదిక పైనుండి అనేక పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏండ్లూరి సుధాకర్ కుమార్తె మానస, రచయిత్రి జూపాక సుభద్ర , వై చిన్నప్పయ్య ,పరంజ్యోతి , జీవన్ కుమార్ ,డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ ఎన్ గోపి పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 58వ డివిజన్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**





ఈరోజు 58 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై కాలు ప్యాక్చర్ అయిందని తెలుసుకొని వారిని పరామర్శించిన ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నాగండ్ల దీపక్ చౌదరి . పాల్గొన్న ఖమ్మం నగర మైనార్టీ నాయకులు ఫజల్ జాకీర్ ,58వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ముఖ్యులు మరియు స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారుడు జడల కుటుంబాన్ని పరామర్శించిన నామ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :**



ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు గురువారం కారేపల్లి బస్టాండ్ సెంటర్ లోని జడల నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు సతీమణి మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాత్?తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. నామా వెంట స్థానిక బీఆరస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# 47 వ డివిజన్ లో రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అన్న దాన కార్యక్రమానికి

**హాజరైన కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలోని కాలువొడ్డు ప్రాంతంలో 47 డివిజన్లో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్వాహకులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాలం సతీష్ ,జానీ మియా ,జాకీర్ ,ఆహ్వానం మేరకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగళ్ళ దీపక్ చౌదరి ఫజల్,,వెంకట్రావు ,స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# అవగాహన కలిగి ఉండడమే నిజమైన అప్రమత్తత

## – మండల విద్యాశాఖ అధికారి పుల్లారావు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
మానవ అక్రమ రవాణా పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండడమే అసలైన అప్రమత్తత అని పిల్లలు మహిళలు ఎవరూ కూడా అక్రమ రవాణా గురి కాకుండా సురక్షితంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లారావు అన్నారు స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక ఆలపాడు ఉన్నత పాఠశాల నందు సురక్షిత గ్రామ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృతమైన నేరం అని అది ఏ రూపంలోనైనా మహిళలను పిల్లలను అక్రమ రవాణాకు గురి చేస్తుందని హెచ్చరించారు. పేదరికం విద్య లేకపోవడం అవగాహన కలిగి ఉండకపోవడం బాల కార్మికత వైకల్యం ఉన్న వ్యక్తులు అసురక్షిత వలసలు లేదా ఆధునిక బానిసత్వం ఈ విధంగా వివిధ రూపాలలో అక్రమ రవాణా దారులు తమ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారని తెలిపారు ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా బాధితుల్లో మహిళలు , బాలికలు 71 శాతం మంది ఉన్నారని వీరిలో 99 శాతం మంది లైంగిక దోపిడి కోసం అక్రమ రవాణా చేయబడ్డారని విచారం వ్యక్తం చేశారు. మనదేశంలో ఏటా మహిళలు లైంగిక అక్రమ రవాణాకు గురవుతున్నారని వారిలో 40 శాతం మంది యుక్త వయస్కుల పిల్లలు అని వారిలో కొందరు 9 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు అన్న విషయాన్ని గుర్తు చేశారు .మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీస్ డైల్ 100 లేదా జాతీయ లైంగిక అక్రమ రవాణా 18004198588 అను నెంబర్ కు ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మండలానికి మంచి పేరు తేవాలని సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు మరో అతిథి పోలీస్ భరోసా కేంద్రం ఎస్ ఐ షాహినా మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా నిరంతరం బాలికలకు మహిళలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు లైంగిక నేరాల పట్ల బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ మంచి స్పర్శ చెడు స్పర్శ గృహహింస తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు పిల్లలు మహిళలు సురక్షితంగా ఉండడానికి అత్యవసర సమయాలలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నంబర్ ల గురించి పని ప్రదేశాలలో పాఠశాలలో ఇతర ప్రదేశాలలో ఎటువంటి వేధింపులకు గురికాకుండా షీ టీం ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని వారి రక్షణ కొరకు డయల్ 100 మరియు 112 నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అలాగే బాల బాలికలు అంతర్జాలంలో లైంగిక వేధింపులకు గురికాకుండా అలాగే ఎటువంటి అపరిచిత వ్యక్తులను ఆన్లైన్లో నమ్మకుండా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్టు లాంటివి ఏమీ ఉండవని ఏదైనా సహాయం అవసరమైతే 1930 కి ఫోన్ చేసి తెలపాలన్నారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలతో సురక్షిత గ్రామ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మూడు బాల్య వివాహాలు జరిగితే అందులో ఒక బాలిక భారతదేశనికి చెందినదిగా ఉన్నారని భారత దేశవ్యాప్తంగా 223 మిలియన్ల బాల్య వధువులు ఉన్నారని వారిలో 102 మిలియన్ల మంది 15 ఏళ్ల నిండకముందే వివాహం చేసుకుంటున్నారని తద్వారా బాలికలు అనేక రకాలైనటువంటి మానసిక శారీరక ఆర్థిక సామాజిక ఒత్తిడిలకు గురవుతున్నారని గృహహింస






లైంగిక హింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. . అక్రమ రవాణా చేసిన వారిలో కేవలం ఒక శాతం మంది మాత్రమే రక్షించబడుతున్నారని 99 శాతం మంది అసలు ఏమైపోతున్నారో తెలియకుండా ఉండే పరిస్థితుల్లో ఉన్నామని అన్నారు. సురక్షిత గ్రామ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి మానవ అక్రమ రవాణా పై అవగాహన కొరకు కామిక్ పుస్తకాలను అందిస్తూ వారి కుటుంబాలలో కూడా ఈ విషయం పట్ల చర్చ జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, భరోసా కేంద్రం ఎస షాహినా, కోఆర్డినేటర్ రాజకుమారి, టీం సభ్యులు సునీత, షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి , కిరణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, బోనకల్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్ కానిస్టేబుల్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల పై చర్యలు తీసుకోవాలి

## -యుఎసఎఫ,- జిల్లా రవాణాఅధికారి కి భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
నిబంధనలు పాటించని ప్రయివేటు పాఠశాలల బస్సులపై చర్యలుతీసుకోవాలని యు.ఎస్.ఎఫ్.ఆర్ జిల్లా కార్యదర్శి బోట్ల సాగర్ జిల్లా రవాణా అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతున్న కొన్ని ప్రైవేటు పాఠశాలల బస్సులు ప్రభుత్వ రవాణా నిబంధనలను పూర్తిగా పాటించకుండా నడుపబడుతున్నాయి. దీనివల్ల విద్యార్థుల భద్రతకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతున్నదని ముఖ్యంగా బస్సులకు సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోవడండ్రైవర్?కు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకపోవడం / అనుభవం లేమిబస్సుల్లో ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ లేకపోవడంనిర్ణీత సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలించడంబస్ అటెండెంట్ లేకుండా చిన్న పిల్లలను తరలించడం బస్సులపై “స్కూల్ బస్ బోర్డు, స్పీడ్ గవర్నర్, జి.పి.ఎస్ వంటి సౌకర్యాలు లేకపోవడంబస్సుల వేగం అధికంగా ఉండటం, ట్రాఫిక్



నిబంధనలు ఉల్లంఘించడం ఈ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.గతంలో చాలా స్కూల్ బస్ ప్రమాదాలు జరిగాయనీ,జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల బస్సులపై తక్షణమే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు . అన్ని పాఠశాల బస్సులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడిచేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం గర్ల్స్ నాయకులు మేఘన జిల్లా నాయకులు బొట్ల శ్రావణ్, అక్కినపల్లి గణేష్, కిషోర్, పండు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయికి రాణించాలి

## – సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ రేవంత్ రెడ్డి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిందని ఎమ్మెల్యే రాగమయి దయానంద అన్నారు.గురువారం లంకపల్లి లో సీఎం కప్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. వాలీబాల్ క్రీడను ప్రారంభించి ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క జట్టు విజయం సాధించే విధంగా క్రీడల్లో



రాణించాలని గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు క్రీడా పోటీల్లో పాల్గొనే దిశగా క్రీడాకారులు దృష్టి పెట్టాలని ఈ క్రీడల్లో పోటీపడే ప్రతి జట్టుకి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లంకపల్లి గ్రామ సర్పంచ్ మాచినేని రాజా చంద్రశేఖర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 24వ డివిజన్‌లో ఉడాన్ శానిటరీ నాప్కిన్స్ ఫ్రీ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
24వ డివిజన్ ఏ ఎస్ ఆర్ శాంతి నగర్ కాలేజీలో నేషనల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు పర్యవేక్షతన ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , ప్రియదర్శిని ఉడాన్ శానిటరీ నాప్కిన్స్ ఫ్రీ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ శానిటరీ నాప్కిన్స్ మీద అవగాహన ఉండాలని మరియు వాటి వల్ల కలిగే లాభాల గురించి యువతులకు తెలియజేసి వీటి విషయంలో మగవారి తొడ్పలం కూడా ఉండాలి అని అన్నారు . ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ కి మరియు 24వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ కమర్తపు మురళి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ భార్గవి , ఉరుకొండ చంద్రిక మరియు 24వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది .





# తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈరోజు గురువారం ఉదయం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.



సూర్య
శుక్రవారం 23, జనవరి 2026

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**– ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**
**–అగ్రికల్చర్ కాలేజీలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు**




అశ్వారావుపేటటౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజీ ప్రాంగణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. పాల్వంచ డీఎస్పీ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు అని, వారి చేతుల్లోనే సమాజ మార్పు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులుగా మీరు ఎదుగుతూనే, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి వారధులుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్య అనేది కేవలం ఉద్యోగం కోసమే కాకుండా, బాధ్యతాయుత జీవన విధానాన్ని అలవర్చుకునేందుకు ఉపయోగపడాలన్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రత విషయంలో విద్యార్థులు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతతో ఎల్లప్పుడూ విధుల్లో నిమగ్నమై ఉండే డాక్టర్లు, పోలీస్ అధికారులు తమ విలువైన సమయాన్ని కేటాయించి విద్యార్థుల కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రశంసించారు. విద్యార్థులలో ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జీవితంలో సురక్షిత ప్రయాణం అత్యంత ప్రాథమికమైన మరియు ముఖ్యమైన అంశమని, వేగం కంటే గమ్యాన్ని క్షేమంగా చేరుకోవడమే నిజమైన విజయం అని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల ఎన్నో కుటుంబాలు అనాథలవుతున్నాయని, ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగుల్చుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రభుత్వం చేపట్టిన 10 రోజుల ప్రత్యేక 'అరైవ్ అలైవ్' అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, యువత చురుగ్గా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువతే బలవుతుందని, చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు శిక్షల కోసం కాదని, ప్రజల ప్రాణాల రక్షణ కోసమేనని వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులలో కూడా ఈ అవగాహనను విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయని, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో ప్రభుత్వ చర్యలు ప్రశంసనీయమన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ అధికారులు కలిసి రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, ఇతరులకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి పై శ్రద్ధ...రక్షణ పై అశ్రద్ధ

**-నిద్రావస్థలో సింగరేణి రక్షణ అధికారులు**
**-మాటల్లోనే...చేతల్లో కానరాని సేఫ్టీ**
**-బయటకు పొక్కని ప్రమాదాలెన్నో**





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్‌న్యూస్)– రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించుదాం...కార్మికుల రక్షణే ప్రథమ కర్తవ్యం.. ఇలాంటివి సింగరేణి సంస్థలో అడుగుపెట్టిన దగ్గరనుండి అనేక బోర్డులు దర్శనమిస్తాయి. అంతేకాకుండా రక్షణ వారోత్సవాల పేరుతో అనేక కార్యక్రమాలు కూడా చేస్తుంటారు. కానీ ఇవన్నీ కేవలం మాటల్లోనే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప అధికారులలో చలనం రావడం లేదు. ఇందుకు నిదర్శనం ఇటీవల జరిగిన ప్రమాదాలే కారణం. ఇటీవల మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ పీకే ఓసీ–2లో రెండో షిఫ్ట్ " బి" రిలే లంచ్ టైంలో ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం సమయంలో పాత వ్యూ పాయింట్ సమీపంలో రెండు డంపర్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. రోడ్లపై సరైన విధంగా వాటర్ స్ప్రే చేయకపోవడంతో తీవ్రమైన దుమ్ము ఏర్పడి ముందున్న డంపర్ కనిపించక ఈ ప్రమాదం జరిగిందని తోటి డంపర్ ఆపరేటర్ చెబుతున్నారు. ఈ అంశాన్ని ఇప్పటికే స్ట్రక్చర్ మీటింగ్స్, యూనియన్ నాయకులు పలుమార్లు జీఎం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల భద్రత, ప్రాణాలపై లేదని కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన మరువకముందే గురువారం మణుగూరు ఏరియా పీకేఓ. సి 4 లో మొదటి షిఫ్ట్ లో యస్ వెంకటేశ్వర రావు అనే సీనియర్ ఈ. పి ఆపరేటర్ 40 టన్స్ క్రేన్ బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో ఇంజిన్ ఆగి స్టీరింగ్ స్టక్ అవడంతో ప్రాణ రక్షణ కోసం దూకాడు. దీంతో ప్రాణాలు దక్కించుకున్నాడు. ఇదిలా ఉండగా ఏదైనా ప్రమాదశీ జరిగితే బయటకు పొక్కకుశీడా అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే కార్మికులపై సింగరేణి సంస్థ ప్రత్యేక దృష్టి సారించి కాలం చెల్లిన వాహనాలను తొలగించాలని కోరుతున్నారు.

# పాఠశాల నిధులు గోల్ మాల్ పై జిల్లా కలెక్టర్ ఆరా..

**–వారం రోజుల్లో పనులు పూర్తి కాకపోతే అధికారులు సస్పెండ్**
**–జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



ఆళ్లపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)–పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా మండల పరిధిలోని మర్కోడు ప్రాథమిక పాఠశాల ఉపాధి హామీ పనుల్లో రూ 30 లక్షల నిధుల స్వాహా వ్యవహారంపై పనులు మొదలు పెట్టకుండానే గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి కుమ్మక్కై సంతకాలు లేకుండా పనులకు డబ్బులు డ్రా చేసి నిధులు స్వాహా చేసిన విషయం అందరికీ తెలిసిందే. కాగా పలు పత్రికలలో వార్త కథనాలు వస్తుండగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు ఫిర్యాదు చేయగా నాణ్యత లోపాలతో కాసులకు కక్కుర్తి పడ్డట్టు నెలల తరబడి నుంచి నత్త నడకన అడపదడప అభివృద్ధి పనులు చేపడుతున్నారు. పూర్తి మొత్తంలో అభివృద్ధి పనులు కాకపోవడంతో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మరుసటి రోజు గురువారం ఆశ్రమ పాఠశాల తనిఖీల్లో భాగంగా ఎంపీపీ ఎస్ పాఠశాల పనులను పరీక్షించారు. నిధుల స్వాహా విషయంపై హెచ?ం తన దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి వారం రోజుల్లో పనులు పూర్తిచేయాలని లేకపోతే అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.

## బషీర్ ని పరామర్శించిన తాటి



ములకలపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)– మండలపరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన పాత్రికేయుడు షేక్ బషీర్ కి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అయింది. కాగా గురువారం బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి వారి పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బర్, ముత్తయ్య , జంపాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15 వేల విలువచేసే పుస్తకాల వితరణ

ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –కొల్లి ఫౌండేషన్ వారి ద్వారా ఇల్లెందు శాఖ గ్రంథాలయానికి రూ.15 వేల విలువచేసే పుస్తకాలను అందజేశారు. కాంపిటీటివ్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు విద్యార్థులు కోరాగా వారి కోరిక మేరకు గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు కొల్లి ఫౌండేషన్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఫౌండేషన్ నిర్వాహకులు కల్పనా చౌదరి శాఖ గ్రంథాలయం ఇల్లందు లైబ్రరియన్ డి.రుక్మిణికి పుస్తకాలను అందజేయడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున కల్పనా చౌదరికి ధన్యవాదాలు తెలిపారు.



# వీబీ-జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం

– ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్న మోదీ
– కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
– డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– వీబీ–జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పేర్కొన్నారు. చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి తండా సర్పంచ్ వీరు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ ఐ ఎన్ టి సి నాయకులు రజాక్ సహా పలువురు నేతలతో కలసి పాల్గొన్న ఆమె మాట్లాడుతు పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని విమర్శించారు. స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం చట్టం తేవడం దుర్మార్గమన్నారు. ఈ చట్టం తేవడం మూలంగా పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. పేదలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ–జీరామ్ జీ)గా మార్చే బిల్లును తప్పుబట్టిన ఆమె గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం వలసలను తగ్గించడం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని గతంలో ఉన్న బిల్లులో 90శాతం కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించి మిగిలిన 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభలు పెట్టి తీర్మానాలు చేసి కొత్త చట్టం రద్దు కోసం కేంద్రానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కేస్లీ, శ్రీకాంత్, వెంకట్, కనకరాజు, కిషన్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివ, నాగరాజు, చుంచుపల్లి తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఆరోగ్యం

–యువత ఆటల్లోనూ..చదువులోనూ ముందుండాలి
–క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాయం



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–మణుగూరు నేతాజీ క్రికెట్ మైదానంలో మణుగూరు క్రికెట్ కప్ – సీజన్ 3 గ్రేజ్ బాల్ క్రికెట్ టోర్నమెంటును స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మించవచ్చని, క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. క్రీడలతోనే ఆరోగ్య వంతమైన జీవితం లభిస్తుందన్నారు. మణుగూరు ప్రాంతంలో క్రీడా సదుపాయాల అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, ఎస్సై నగేష్, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, దొబ్బల వెంకటప్పయ్య, పగిడేరు మాజీ సర్పంచ్ తాటి బిక్షం, ఐఎన్టియూసి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, పాతూరు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రిజర్వేషన్ లో బీసీలకు అన్యాయం

–60 డివిజన్ లలో 7 బీసీ లకు కేటాయించడంపై అసహనం
–న్యాయం చేయాలని కోరిన ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు
–మీనాక్షి నటరాజన్,మహేష్ కుమార్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్ కు వినతి పత్రం



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రిజర్వేషన్ లపై బీసీ వర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. 50 శాతం శాతానికి పైగా ఉన్న బీసీ వర్గ ప్రజలకు కొత్తగూడెం,పాల్వంచ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో కేవలం 7 డివిజన్లను కేటాయించడంపై ఆయన అసహనం వ్యక్తం చేసారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న అల్లాడి నరసింహారావు కొత్తగూడెం కార్పొరేషన్ రిజర్వేషన్‌లలో బీసీలకు జరిగిన అన్యాయంపై మాట్లాడారు. 60 డివిజన్ లలో ఏడు డివిజన్ లను బీసీలకు కేటాయించిన అంశాన్ని ప్రస్థావించారు. సమస్యను పరిష్కరించాలని సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సి మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ఓబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లకు వినతి పత్రం అందించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో కేవలం బీసీలకు ఏడు డివిజన్ లు మాత్రమే కేటాయించారని కాంగ్రెస్ పెద్దలకు వివరించారు. కార్పొరేషన్ పరిధిలో లక్ష 35 వేల మంది ఓటర్లలో బీసీ ఓటర్లు సుమారు యాభై ఐదు శాతం ఉన్నారని,బీసీలకు ఏడు డివిజన్ లు మాత్రమే కేటాయించడంతో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. జరిగిన అన్యాయంపై పునఃసమీక్ష జరిపి జనరల్ స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పించాలని వినతి పత్రం అందచేసారు. సమస్యపై కాంగ్రెస్ పెద్దలు సానుకూలంగా స్పందించారని ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు పేర్కొన్నారు.

# 56 డివిజన్లో దూసుకుపోతున్న కారు

– బీ.ఆర్.ఎస్ పార్టీ తరఫున ప్రచారం చేస్తున్న రజిత బండారి

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ తరఫున 56వ డివిజన్లో ఎన్నికల బరువు దిగనున్న రజిత బండారి ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతోంది. గురువారం 56వ డివిజన్లో మాజీ కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి, తన సతీమణి రజితను వెంటపెట్టుకొని డివిజన్‌లోని ఇంటింటికి తిరిగి పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రచారాన్ని చేపట్టారు. డివిజన్‌లో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేతకాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుని ప్రతి ఓటరుకు అందిస్తూ వివరిస్తున్నారు. అంతేగాక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుగాని 6 గ్యారెంటీల తో ప్రజలను మభ్యపెడుతున్నారని తెలియజేస్తున్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ "కారు" గుర్తుకే ఓటు వేయాలని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రుక్మంగాధర్ బండారి, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఖాళీ, తిరుపతి, వరాల సమ్మయ్య, గుత్తికొండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# యదార్ధ కథనాలకు నిలువెత్తు నిదర్శనం సూర్య



–నిజాలను నిర్భయంగా ప్రచురిస్తున్న సూర్య దినపత్రిక

ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)–ప్రజా సమస్యలపై సంచలన కథనాలను నిజాలను నిర్భయంగా రాస్తూ అటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై సంచలన వార్తలను ప్రచురిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి దిక్సూచి వ్యవహరిస్తూ సూర్య దినపత్రిక గత 20 సంవత్సరాలుగా పత్రిక రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక కథనం సంతరించుకొని సాగుతుందని తహసిల్దార్ రాఘవరెడ్డి,ఎంపీడీవో ధీరావత్ శ్రీనివాస్,ఎంఈఓ కొమరం శాంతారావు,ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా చేశారు. సాంస్కృతి సంప్రదాయాలను అలాగే భక్తి తదితర అంశాలను ప్రజల ముంగిట్లోకి ఉదయాన్నే తీసుకువెళ్తున్న సూర్య పత్రిక యజమాన్యానికి,పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వఅధికారులు, రాజకీయ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎర్రయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్,శిరీష, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, ప్రజాజ్యోతి రిపోర్టర్ సద్గుణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల కోసం జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుంది





**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

ఇల్లందు ఆర్సి,సూర్య(మేజర్న్యూస్)-ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ఎస్పి రోహిత్ రాజు అన్నారు.కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడ్పుల గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో రోహిత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ, గుండాల సీఐ తిరుపతి,ఎస్సైలు రాజేందర్,రవూఫ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసీల సంక్షేమం,అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.మత్తు పదార్థాల వినియోగం, రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్స్,పోక్సో కేసుల గురించి గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిత్యం హెల్మెట్ ధరించి మాత్రమే ద్విచక్ర వాహనాలను నడపాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు.అనంతరం ఎస్పీ చేతుల మీదుగా అక్కడ నివసించే 100 కుటుంబాల వారికి హెల్మెట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.పిల్లలకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని యువతకు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంటును ఎస్పీ ప్రారంభించారు.అనంతరం కొమరారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ విధులలో ఉండే అధికారులు,సిబ్బంది కొరకు నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ క్వార్టర్స్ పనులను పరిశీలించారు.

# ఉత్సాహంగా సీఎం కప్ క్రీడలు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో ఆరు పంచాయతీలకు గాను సీఎం కప్ పంచాయతీ స్థాయి క్రీడ పోటీలను అట్టహాసంగా ఎంఈఓ కొమరం శాంతారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడిగ సమ్మయ్య హాజరై మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికి తీయడమే ఈ క్రీడల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ,వార్డెన్ రవీందర్, పీఈటి ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సుతారి కృష్ణ, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదోళ్ల సొంతింటి కల

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు**

**-ఎమ్మెల్యే పాయం**

మణుగూరు ఆర్సి,సూర్య(మేజర్న్యూస్)-ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని..పేదోళ్ల సొంతింటి కల ప్రజా పాలనలో నెరవేరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు.అనంతరం లబ్ధిదారులు నలగట్ల టార్జనా, మడిపెల్లి రమాదేవి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ ప్రతీ పేద కుటుంబానికి సురక్షితమైన సొంత ఇల్లు



కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల జీవనప్రమాణం మరింత మెరుగుపడుతున్నారు. నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తమ పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు , హౌసింగ్ ఏఈ సంతోష్ , హౌసింగ్ వార్డు ఆఫీసర్ , వర్కు ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు,అనిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్యామ్ , మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు,శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కోలపిన్ని మానస,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరు రాజు, దొబ్బల వెంకటప్పయ్య, సామా శ్రీనివాసరెడ్డి , బానోతు లక్ష్మణ్, కుర్రం రవి, రామ్ రెడ్డి, పాతూరి వెంకన్న, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తులకు శిక్ష... జరిమానా

**-భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి**



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-డ్రంకెన్ డ్రైవ్లో దొరికిన 40 మంది వ్యక్తులను భద్రాచలం పోలీస్ వారు భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి కోర్ట్ లో ప్రవేశపెట్టగా, ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివనాయక్ అట్టి వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్ లో మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. వీరికి జరిమానా విధించడంతో పాటు కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటించి సామాజిక శిక్ష విధించారు. ప్రథమ శ్రేణి న్యాయమూర్తి విధించిన ఈ సామాజిక శిక్ష ను పర్యావరణవాదులు, పట్టణ ప్రజలు అభినందించారు. గతంలో కూడా న్యాయమూర్తి శివ నాయక్ డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తులకు ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల వసతి గృహాలు శుభ్ర పరచమని శిక్షలు విధించిన విషయం తెలిసినదే.

# వికసిద్భారత్ జి రామ్ జి చట్టం, విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

**- అఖిల భారత రైతు కూలీ సంఘం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా**

**- కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-వికసిత్ భారత్ జీ రామ్ జీ చట్టం, విత్తన చట్టం 2025, విద్యుత్ సవరణ బిల్లు -2025 లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు రైతులు ధర్నా చేశారు. అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా గురువారం ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా కార్యవర్గం నాయకత్వాన జిల్లా రైతులు ధర్నా ద్వారా నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల ఉపాధి పై పేటు వేసిందని అన్నారు. గ్రామీణ పేదలకు పని కల్పించడం, వలసలను నివారించడం అనేది చట్టబద్ధ హక్కుగా గ్రామీణ పేదలు అనుభవిస్తున్నారన్నారు. ఈ బాధ్యతల నుండి కేంద్రం వైదొలగుటకే వి బి జీ రామ్ జీ చట్టాన్ని కేంద్రం తెచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రాలపై 40% ఆర్థిక భారాన్ని మోపింది,2006 ఫిబ్రవరి 2 ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్



చేశారు. ఈ సందర్భంగా ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు సాగర్ మాట్లాడుతూ 2025లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీల దయ దక్షిణాలపై ఆధారపడి వ్యవసాయం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో సబ్సిడీలను, స్లాబ్ సిస్టం రద్దు చేయడం, వాడకం ముందుగా విద్యుత్ బిల్లులను రాబట్టుకోవడం లాంటి చర్యల వలనరైతులు,వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతులు సంఘటితమై రైతు-కూలీలకు వ్యతిరేకమైన ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకులు భూక్య హర్ష్య, ఎస్. నాగేశ్వరరావు, డి. నర్సింగ్, పుణెం రంగయ్య, బత్తిని సత్యం, బి. రామచంద్రు, ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కుసుమ హరినాథ్ బాబా వారి దేవస్థానం పాలకమండలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు కళ్యాణ ఆహ్వానం

భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్)-భద్రాచలం పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం సమీపంలోని రంగనాయకుల గుట్టపైన ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవాలయంలో శ్రీ కుసుమ హరినాథ్ బాబా కుసుమ కుమారి దేవి ల లీలా కళ్యాణం25న ఆదివారం ఉదయం 10 గంటలకు కళ్యాణం మహోత్సవం నేపథ్యంలో స్థానిక "ఎమ్మెల్యే" డాక్టర్ తెల్లం వెంకట్రావుకి, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ కవిత కి దేవస్థానం పాలక మండల ఆధ్వర్యంలో కల్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవస్థానం పాలకమండలి చైర్మన్ బె క్కటి శ్రీనివాసరావు. డైరెక్టర్లు తంబళ్ల కృష్ణార్జున రావు. అర్చకులు శ్రీ రంగం నరసింహ చార్యులు. డైరెక్టర్లు పునుగుపాటి సీత.తంగిళ్ళ సుజాత పాల్గొన్నారు.

